ఆదిలాబాద్-మంచిర్యాల

నేటి దినపత్రిక

సూర్య

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

బుధవారం 06

మార్చి 2024 , పేజీలు 8






## ప్రజా పాలన సేవా కేంద్రాలు త్వరగా ప్రారంభించాలి..జిల్లా కలెక్టర్ వెంకటేష్ దౌత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి 5 మార్చ్ సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో ప్రజా పాలన సేవా కేంద్రాలను పూర్తిస్థాయి ఏర్పాట్లతో త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దౌత్రే అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి జిల్లా పరిషత్, జిల్లా పంచాయతీ శాఖల అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు,పంచాయతీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం చేపట్టిన గ్యారెంటీ పథకాలు పకడ్బందీగా అమలు చేసేందుకు జిల్లాలో ప్రజా పాలన సేవా కేంద్రాలను పూర్తిస్థాయి ఏర్పాట్లతో త్వరగా ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. తరువాయి...2లో

## అనాథాశ్రమాలు కనీస ప్రమాణాలు తప్పనిసరిగా పాలించాలి జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతనిధి,05, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో పిల్లల సంక్షేమం కోసం పని చేసే అనాథాశ్రమాలు కనీస ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా స్త్రీ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి కె. చిన్నయ్యతో కలిసి అధికారులు, అనాథాశ్రమాల నిర్వాహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పిల్లల సంక్షేమం కోసం పని చేస్తున్న అనాథాశ్రమాలు బాలల రక్షణ చట్టం ప్రకారం కనీస ప్రమాణాలు పాటించాలని తెలిపారు. జిల్లాలో అన్ని పిల్లల అనాథాశ్రమాలను పరిశీలన కమిటీ ఇప్పటికే సందర్శించిందని, జిల్లా అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిస్తారని, అన్ని అనాథాశ్రమ నిర్వాహకులు బాలల చట్టం ప్రకారం రిజిస్టర్లు, సి.సి.టి.వి.లు, మెను, ఇతర అన్ని అంశాలను సక్రమంగా నిర్వహించాలని, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎన్. ఆనంద్, ఇన్స్టిట్యూషనల్ కేర్ ప్రొటెక్షన్ ఆఫీసర్ పి.సత్తయ్య, అనాథాశ్రమాల నిర్వాహకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమం

**నిర్మల్ మార్చి 5, సూర్య మేజర్ న్యూస్**

వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల నైపుణ్య సామర్థ్యాలు పెరుగుతాయని జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. మంగళవారం పట్టణంలోని బాలికల ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహించిన బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వైజ్ఞానిక ప్రదర్శనలలో పాల్గొనడం ద్వారా విద్యార్థుల నైపుణ్య, సామర్థ్యాలు పెరుగుతాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతీ విద్యార్థి ప్రశ్నించడం, నేర్చుకోవడం అలవాటు చేసుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలలోని 300 మంది విద్యార్థులు వైజ్ఞానిక ఆవిష్కరణలు ప్రదర్శించడం సంతోషకరమని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాల్లో విద్యార్థులు మరింత చురుగ్గా పాల్గొనే విధంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని సూచించారు.ఖానాపూర్ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ, విద్యార్థులు భవిష్యత్ లో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాల్లో నిలవాలని కోరారు. అంతకుముందు నిర్వహించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డీ.ఈ.ఓ రవీందర్ రెడ్డి, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమాధికారి పీ.వై. రమేష్, డిటిడిఓ అంబాజీ, ప్రజా ప్రతినిధులు, ఎం.ఈ.ఓలు,ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులు క్రీడలతోపాటు చదువులో కూడా రాణించాలి.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**ఆదిలాబాద్ మార్చ్ 05 సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థులు క్రీడలతోపాటు చదువులో కూడా రాణించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఇటీవలే బీహార్ రాష్టం పాట్నా లో జరిగిన 41 వ నేషనల్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ తెలంగాణ మొదటి స్థానంలో నిలిచి స్వర్ణ పథకాన్ని సాధించింది. తెలంగాణకు ఈ గౌరవాన్ని దక్కించిన వారిలో ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినిలు డీ,శిరీషా,ఎం అలేఖ్య,బి వనిత ఉన్నారు. అయితే మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ చేతుల మీదుగా విజేత కప్పును అందుకున్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలికలు చదువులు రానించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు క్రీడల్లో కూడా సాగాలని ఆయన కోరారు. విద్యార్థులు,మాట్లాడుతూ పిఈటీ స్నేహ ప్రోత్సాహం శ్రమతోనే ఈ ఘనత సాధించామని తెలిపారు. విద్యార్థినిలకు,ఉపాధ్యాయ బృందానికి కలెక్టర్ రాహుల్ రాజ్, తోపాటు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, కూడా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రజిత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# ప్రజా పాలన సేవా కేంద్రాలు త్వరగా ప్రారంభించాలి
## జిల్లా కలెక్టర్ వెంకటేష్ దౌత్రే

(మొదటి పేజీ తరువాయి )



ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్, జిల్లా పంచాయతీ అధికారి సమన్వయంతో సాంకేతిక విభాగంపై ప్రత్యేక దృష్టి సారించి దరఖాస్తులను డిజిటలైజ్ చేయడంలో జాగ్రత్త వహించాలని తెలిపారు. జిల్లాలో 1 లక్ష 60 వేల దరఖాస్తులు వచ్చాయని, అర్హులైన లబ్ధిదారులకు గ్యాస్, విద్యుత్ పథకాలను అమలు చేయడంలో ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు. మొబైల్, ఓ. టి. పి., ఆధార్, రేషన్ కార్డులు, దరఖాస్తు, గ్యాస్ బుక్ సంఖ్య, డెలివరీ రిపోర్ట్ అన్ని వివరాలను పరిశీలించాలని తెలిపారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో 15, పట్టణ ప్రాంతాలలో 2 ప్రజా పాలన సేవా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, కంప్యూటర్ ఆపరేటర్లు, సహాయకులతో జూమ్ మీటింగ్ ద్వారా దశల వారీగా వివరాలు పర్యవేక్షించాలని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి జరుగుతుందని, జిల్లాలో 1 లక్ష 71 వేల జాబ్ కార్డులు ఉన్నాయని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలో పనులపై పర్యవేక్షణ జరిపి ఉపాధి కూలీలకు పని కల్పించే విధంగా కూలీల వివరాలను యాప్ లో నమోదు చేయాలని తెలిపారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ పరిధిలో చేపట్టే పనుల పై అధికారులు సమన్వయంతో పని చేసి పనుల ప్రగతి వివరాలతో పాటు కూలి డబ్బుల చెల్లింపుల వివరాలతో నివేదిక సమర్పించాలని, పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలో గ్రామ ప్రజలు నిర్వహించి ఉపాధి హామీలో సమస్యలు, వేతన చెల్లింపులు ఇతర అంశాలపై వివరాలు సేకరించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని గ్రామపంచాయతీలు, పురపాలక సంఘాల పరిధిలో పన్నులను 100 శాతం వసూలు చేసి వివరాలను అందించాలని తెలిపారు. వేసవికాలం



అధికారులు తమ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులకు నరేగా క్రింద ఉపాధి కూలీల సంఖ్య పెంచాలని, కొనసాగుతున్న పనులపై క్షేత్రస్థాయి అధికారులు పర్యవేక్షించాలని, వేసవికాలం అయినందున పని ప్రదేశాలను తప్పనిసరిగా సందర్శించి త్రాగునీరు, నీడ, వైద్య సేవలు ఇతర అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి కూలీల సంఖ్య పెంచడంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, 100 రోజుల పని కల్పించడం కార్యాచరణ ప్రణాళిక రూపొందించి జిల్లాలోని ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, బోర్ వెల్స్, పైపులైన్లు, ట్యాంకులకు అవసరమైన మరమ్మత్తులు త్వరితగతిన చేపట్టి నిరంతరాయంగా త్రాగునీరు అందించే విధంగా గ్రామీణ నీటి సరఫరా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీ భార్య అయితే ప్రజా వేదికలో భర్త పెత్తనం

**- కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ అయితే ప్రోటోకాల్ ఉల్లంగిస్తారా? -అధికార పార్టీ అనే ధీమానా..? - అక్కడే జిల్లా ,మండల అధికారులు సైతం ఉన్నప్పటికి పట్టించుకోకపోవడం హాస్యాస్పదం**

**తలమడుగు,మార్చి05,సూర్య మేజర్ న్యూస్**




తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుంచి మహిళలకు అన్ని విధాల తోడుగా ఉంటూ అభివృద్ధి వైపు అన్ని రంగాల్లో మహిళలు ముందుకు వెళ్లాలని ఉద్దేశంతో ప్రభుత్వ పథకాలు సైతం మహిళల పేర్ల పైనే రూపొందిస్తున్నారు. అలాంటిది తలమడుగు మండల కేంద్రంలో మంగళవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద లోటుపాట్ల గురించి 14వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదికను నిర్వహించారు. ఈ ప్రజా వేదికలో ఎంపీపీ కళ్యాణం లక్ష్మి హాజరు అవ్వాలి కానీ ఆమె స్థానంలో వారి భర్త తలమడుగు మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ అయిన కళ్యాణం రాజేశ్వర్ హాజరు కావడంపై పలువురు మండిపడుతున్నారు. అధికారం ఉందని అహంకారంతోనే ప్రోటోకాల్ ని ఉల్లంఘిస్తున్నారని ఇలా ప్రోటోకాల్ ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. పక్కనే జిల్లా అధికారులు మండల అధికారులు ఉండి కూడా పట్టించుకోకపోవడం హాస్యాస్పదంగా కనిపిస్తోంది. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా వేదిక సమావేశం నడుస్తే అందులో అధికార పార్టీ నాయకుడు వారి భార్య స్థానంలో భర్తగా హాజరు కావడం రొడ్డుపై అధికారులు భయపడుతున్నారెమో అని గుసగుసలాడుకుంటున్నారు. ఏదేమైనా మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంటుంటే మండలంలో భార్య స్థానంలో భర్తలు రావడం చూస్తుంటే ఇంకా మహిళలకు స్వేచ్ఛ సమానత్వం దొరకలేదని చెప్పుకోవచ్చు.గతంలో కూడా వారి భార్య స్థానంలో ఎంపీపీగా భర్త హాజరైనట్లు ఓ దినపత్రికలో కూడా వచ్చిన గాని అప్పుడు పట్టించుకోలేదు కనీసం ఇప్పుడైనా అధికారులు పట్టించుకుంటారో లేదో చూడాల్సిందే.

# మైనారిటీస్ స్టడీ సర్కిల్,ను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలి

**ఆదిలాబాద్ మార్చి 05 సూర్య మేజర్ న్యూస్**

మైనారిటీస్ స్టడీ సర్కిల్,ను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని,మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రమేష్ రాథోడ్ కోరారు.



మంగళవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో వివరాలు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, మైనారిటీల సంక్షేమ శాఖ,ఆధ్వర్యంలో మైనారిటీ అభ్యర్థులకు గ్రూప్ -1 సర్వీసెస్ ఎగ్జామినేషన్ కొరకు ఉచిత శిక్షణను అందించనుంది. ఏదైనా డిగ్రీ పూర్తి చేసుకున్న మైనారిటీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. ఇట్టి ఉచిత శిక్షణ (45) రోజులు కొనసాగుతోందన్నారు.ఆసక్తి గల అర్హత కలిగిన మైనారిటీ (ముస్లిం, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీలు) అభ్యర్థులు తమ దరఖాస్తులను తేది 20.03.2024 లోగ జిల్లా మైనారిటీ సంక్షేమ : శాఖాధికారి కార్యాలయం, ఇండోర్ స్టేడియం ప్రక్కన, కైలాష్ నగర్, సమర్పించగలన్నారు. దరఖాస్తు తోపాటు ఆధార్ కార్డ్, ఎస్ ఎస్ సీ, ఇంటర్, డిగ్రీ మార్కుల మేమో, గ్రూప్ -1 సర్వీసెస్ ఎగ్జామినేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న రిజిస్ట్రేషన్ కాపీ, పాస్ పోర్ట్ సైజు ఫోటోలు - 2 జతపరచాలన్నారు.అర్హులైన ఆసక్తి కలిగిన మైనారిటీస్ అభ్యర్థులు ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగపర్చోకోగలరని ఆయన కోరారు. మరింత సమాచారం కోసం ఫోన్ నెం. 9440332859 సంప్రదించాలని కోరారు.

## జిల్లా ప్రజలను నిరాశ పర్చిన మోదీ పర్యటన
### - అడ్డి భోజారెడ్డి

**ఆదిలాబాద్ మార్చి 05 సూర్య మేజర్ న్యూస్:**

దేశ ప్రధాని మోదీ ఆదిలాబాద్ పర్యటన ఒక టైంపాస్ టూర్ గా సాగిందని కాంగ్రెస్ నాయకులు డీసీసీబి ఛైర్మన్ అడ్డి భోజారెడ్డి. అభివర్ణించారు మంగళవారం ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలోని కంది శ్రీనివాసరెడ్డి ప్రజాసేవా భవన్‌లో ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేసి మోదీ సభ పై మాట్లాడారు. గిరిజన యూనివర్సిటీ, టెక్స్ టైల్ పార్క్ , విమానాశ్రయం, సీసీఐ, ఆదిలాబాద్ ఆర్మూర్ రైల్వే లైన్ లాంటి దీర్ఘకాలిక డిమాండ్లపై మోదీ ఒక హామీ అయినా ఇవ్వకుండా కేవలం రాజకీయంగా విమర్శలు చేసి వెళ్లిపోయారని ఆయన మండిపడ్డారు. కేవలం ఎన్నికల కోసమే వచ్చారని, ప్రజలను మరోసారి మభ్యపెట్టారని ఆరోపించారు. మూడు నెలల్లో ముప్పై వేల ఉద్యోగాలిచ్చిన తమ కాంగ్రెస్ ప్రభుత్వం పైవిమర్శలు తగవన్నారు. గత బీఆర్ ఎస్ ప్రభుత్వం తో కాంగ్రెస్ ను పోల్చడాన్ని తప్పుబట్టారు.ఆదిలాబాద్ ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నప్రధాని మోడీ బీజేపీ విజయ సంకల్ప సభ ఉత్తుత్తి సభ అంటూ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు పరిష్కారం దొరకుతుందని భావించారని అన్నారు. కానీ ఆశలపై నీళ్లు చల్లుతూ ఆయన పర్యటన సాగిందన్నారు. సభలో ఏ ఒక్క హామీనిగానీ,ఏ ఒక్క డిమాండ్ గానీ ప్రస్తావించలేదన్నారు. కేవలం రాజకీయంగా విమర్శలు చేశారంటూ మండిపడ్డారు. బీజేపీ వైఖరి ఏమిటో ప్రజలకు అర్థమైపోయిందని, రాబోయే ఎన్నికల్లో తగినరీతిలో బుద్ధిచెబుతారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ దిగంబర్‌రావు పటేల్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నగేష్, సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్‌రావు, మాజీ ఎంపీపీ మంచికట్ల ఆశమ్మ, నాయకులు ఎంఏ.షకీల్,రఫిక్, యాల్ల పోతా రెడ్డి, బాయిన్‌వార్ గంగారెడ్డి, రాజ్ మహమ్మద్, బుర్ల శంకరయ్య, కొరేటి కిషన్, రమణ, తలా చౌష్, మహిళా నాయకురాలు లత,సోనియా,మంథని,తదితరులు పాల్గొన్నారు.



# సాదాసీదాగా సిరికొండ మండల సర్వ సభ్య సమావేశం





**సిరికొండ ,మార్చి 05, సూర్య మేజర్ న్యూస్**

సాదాసీదాగా సిరికొండ మండల సర్వ సభ్య సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు పెందూర్ అమృత్ రావు అధ్యక్ష తన మంగళ వారం సిరికొండ మండల సర్వసభ్య సమావేశం సాదా సీదాగా జరిగింది. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జరిగింది ఈ సమావేశంలో పలువురు మాట్లాడుతూ గతంలో అయినప్పటికీ అధికారులు ఎలాంటి చలనం కనిపించడం లేదు. ప్రతిసారి సమావేశాలలో తాము సమస్యలను లేవనెత్తి నప్పటికీ వాటి పరిష్కారానికి అధికారులు ఏమాత్రం చొరవ చూపడం లేదనారు.ఇకనైనా పెండింగ్ పనులన్నీ త్వరితగతి న పూర్తి చేయాలని కోరారు. ఎంపీపీ పెందూర్ అమృత్ రావ్ మాట్లాడుతూ పెండింగ్ పనులన్నీ త్వరగా పూర్తి చేయాలని అధి కారులను ఆదేశించారు. సిరికొండ మండలంలోని కొన్ని గ్రామాలలో మిషన్ భగీరథ నీళ్లు అందలేనిది గ్రామాల్లో వెంటనే తాగు నీళ్లు అందించాలి ఇప్పుడు ఎండకాలం లో నీరు తప్పనిసరిగా అందించాలి అన్నారు. మీటర్లు లేని ఊరిలో మీటర్లు తప్పకుండా ఉండాలి కొన్ని గ్రామాలలో పగటి పూట కూడా వెలుగుతున్న బల్బ్ వాటిని కనెక్షన్ ఇవ్వాలి ఈ మండల సర్వసభ్య సమావేశం లో జడ్పీటీసీ సభ్యురాలు కుమ్ర చంద్రకళ రఘురాం, మండల ఉపాధ్యక్షు,సాగరిబాయి, మండల కోప్షన్ సభ్యుడు మానిక్ రావ్,మండల అభివృద్ధి అధికారి బాల గంగాధర్ మండల తహశీల్దార్ విజయ్ కుమార్,డిప్యూటీ తహశీల్దార్ ఉపేందర్, మండల వ్యవసాయ అధికారి కైలాస్, అంగన్వాడీ సిడి పి ఓ, సాధ్య, ఐకెపి ఏపీఎం సంతోష్, లైన్మెన్లు లింగయ్య ఏపీఓ జాదవ్ భీంరావ్, మిషన్ భగీరథ ఏఈ జైపాల్ వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు సూర్యాకాంతం,మారుతి,తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**తలమడుగు,మార్చి 05, సూర్య మేజర్ న్యూస్**

మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని మహిళా సంఘం నాయకులు కాటిపెల్లి సునీత రెడ్డి అన్నారు. తలమడుగు మండల కేంద్రంలో గల అంగన్వాడి కేంద్రంలో అంగరంగ వైభవంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలను పురస్కరించుకున్నారు. ఈ వేడుకల్లో పాల్గొన్న మహిళలకు సఖి సెంటర్ మరియు మిషన్ శక్తి ఎన్జీవో కౌన్సిలర్లు మహిళలు ఎలా ఉండాలి ఎలా నడుచుకోవాలి చట్టాలను ఎలా ఉపయోగించుకోవాలి వాటన్నిటిపై క్షుప్తంగా వివరిస్తూ అవగాహన కల్పించారు. అనంతరం అంగన్వాడి కేంద్రానికి సేవలందిస్తూ పిల్లలతో ఎప్పుడు మమేకమయ్యే భూత రజిత ను ఈ వేడుకల్లో భాగంగా కిరీట ఆభరణాన్ని తలకు పెట్టి ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ నరసమ్మ, మహిళ నాయకురాలు సునీత రెడ్డి, సూపర్వైజర్ విజయలక్ష్మి, సఖి సెంటర్ కౌన్సిలర్ లావణ్య, మిషన్ శక్తి కృష్ణవేణి, అంగన్వాడీ టీచర్లు రమణ, మంజుల, పద్మ ఆయాలు గంగమ్మ, వెంకటమ్మ, రాజమ్మ తదితరులు ఉన్నారు.

## ఉపాధి హామీ పథకంలో తప్పులు జరుగుతే కఠిన శిక్షలే

**.... జెడ్పీటిసి గోక గణేష్ రెడ్డి**

**తలమడుగు,ఫిబ్రవరి 05,సూర్య మేజర్ న్యూస్:**

మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 14 వ విడత సామాజిక తనిఖీలో భాగంగా మంగళవారం రోజు ప్రజా వేదిక నిర్వహించారు.జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం 2007లో కాంగ్రెస్ ప్రభుత్వం మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రి హయాంలో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఏ పథకంలో లేని విధంగా కూలీలకు నేరుగా డబ్బులు వారి ఖాతాలో జమ కావడం విశేషం అన్నారు. ఇప్పటి ప్రభుత్వాలు రైతులకు మేలుచేసే విధంగా రైతు పొలాల్లో ఉపాధి హామీ పనులు చేయిస్తే రైతులకు మేలు చేకూర్చొని అన్నారు. సామాజిక తనిఖీ లో లోటు పాట్లు చేసిన ఎనర్జీ ఎస్ సెక్రటరీలపై జిల్లా ఏపీడి కుటుంబరావు



మండిపడ్డారు. ఉపాధి హామీ పథకంలో అవకతవకలకు పాల్పడిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ పీడీ కుటుంబరావు ,ఏపీడి కృష్ణారావు, ఎంపీడీవో శేఖర్, ఏపీఎం మేఘమాల,ఎస్ఆర్పి సాయిలు, ఎనర్జీఎస్ సిబ్బంది పంచాయతీ సెక్రటరీలు సామాజిక తనిఖీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా రవాణా చేస్తున్న సుమారు 22 క్వింటాళ్ళ రేషన్ బియ్యం పట్టుకున్న పోలీసులు.

**మంచిర్యాల టౌన్,ఫిబ్రవరి 05,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పట్టణ పోలీస్ స్టేషన్ పరిధి



చుట్టుప్రక్కల ప్రాంతాల నుండి తక్కువ ధరలకు కొనుగోలు చేసి పిడియస్ బియ్యన్ని అక్రమ రవాణా చేస్తున్న వారిని టాస్క్ ఫోర్సు సిబ్బంది రాకేష్,తిరుపతి,రాజులు కలిసి అదుపులోకి తీసుకున్నారు.పట్టణ కేంద్రంలోని సున్నం బట్టి,సూర్య నగర్ ప్రాంతంలో తనిఖీ నిర్వహించి టిఎస్ 26టిఏ 1280 అశోక లీలాండ్ ట్రాలీను ఆపి తనిఖీ చేయగా బ్యాగ్ లలో నింపి ఉన్న పిడియస్ రైస్ సుమారు 22 క్వింటాళ్లను ( విలువ సుమారు 70,400) గుర్తించి వాటిని స్వాధీన పరుచుకొని ట్రాలీలో ఉన్న వాన రాసి ఉమామహేశ్వర్‌ను అదుపులోకి తీసుకొని మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పోలీసులకు అప్పగించారు.

## కిడ్నీ బాధితున్ని నిమ్స్‌లో చేర్పించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

**ఖానాపూర్ రూరల్ మార్చ్ 5 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని సాయి నగర్ లో నివాసముంటున్న నదీమ్ కొడుకు హైమద్ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఖానాపూర్ మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ షౌకత్ పాషా విషయమును ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లినారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆ బాలుడిని నిమ్స్ ఆస్పత్రిలో చేర్పించినారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యేకు సాయి నగర్ కాలనీవాసులు సన్మానం చేసినారు.



## నూతన గ్రామపంచాయతీ ,అంగన్వాడి భవనానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



**సిరికొండ మార్చి 5 సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండలంలోని పోన్న గ్రామంలో మంగళవారం నూతన గ్రామ పంచాయతీ భవనం,అంగన్వాడి భవనం నిర్మాణానికి భూమి పూజ చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మరింత మెరుగైన పాలన అందించాలి అనే లక్ష్యంగా ముందుకు సాగుదాం మన ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సూర్యాకాంతం, తహశీల్దార్ విజయ్ కుమార్, ఎంపిడిఓ బాల గంగాధర్, డిప్యూటీ తహశీల్దార్ ఉపేందర్, మాజీ సర్పంచ్ చంద్రకళ, ఉపసర్పంచ్ తొకల చందు, లతీఫ్, అంగన్వాడి సీడిపిఓ సంధ్య, ఉపాధి హామీ ఏపీఓ జాదవ్ భీంరావ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రోహిదాస్ కొప్షన్ మెంబర్ సభ్యులు మానిక్ రావ్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐఎన్టీయూసి శ్రీరాంపూర్ బ్రాంచ్ నూతన కమిటీ ప్రకటన

**శ్రీరాంపూర్, మార్చ్ 5, సూర్య మేజర్ న్యూస్:**

ఐఎన్టీయూసి జాతీయ కార్యదర్శి సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఐఎన్టీయూసి శ్రీరాంపూర్ బ్రాంచ్ నూతన కమిటీని మంగళవారం ప్రకటించారు. సీనియర్ నాయకులు జెట్టి శంకర్రావు మరొక్కసారి శ్రీరాంపూర్ బ్రాంచ్ ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగింది.ఏరియా కార్యదర్శులుగా చిన్నయ్య రావుల అనిల్ ,చంద్ర మోహన్, కారుకూరి మనోజ్, అన్రెడ్డి సమ్మి రెడ్డి ఆకుల రాజన్న ,గణపతి మహేష్ , గడ్డం మల్లయ్య, వెంకటేశ్వర్లు, అశోక్, ప్రసాద్ వెంగళ కుమారస్వామి , ఉపేందర్ ,ముఖ్య ప్రచార కార్యదర్శిగా కొలిపాక సమ్మయను పాత కొత్తను కలిపి మొత్తం 41 మందితో బ్రాంచ్ కమిటీని నియమించారు.

# ఎంపీగా తనను గెలిపిస్తే ఆపద వస్తే అర నిమిషంలో ఉంటా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

## - బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం



**లక్షెట్టిపేట,సూర్య మేజర్ న్యూస్.**
ఎంపీగా తనను గెలిపిస్తే ఆపద వస్తే అర నిమిషంలో ఉంటా పార్లమెంట్ ఎలక్షన్లలో ప్రశ్నించే గొంతును మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రజలను కోరారు. మంగళవారం పట్టణంలోని విశ్రాంత భవనంలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... కాంగ్రెస్ నాయకులు అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పేదఇంటి పెద్ద కొడుకుగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, ఆసరా పింఛన్లు, కేసీఆర్ కిట్లు, రైతు భీమా వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. సంక్షేమ పథకాలను ఇప్పుడున్న ప్రభుత్వం అమలు చేయలేక కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేక అవాకులు, చెవాకులు పేలుతున్నరని మండిపడ్డారు. మేడిగడ్డ ప్రాజెక్టును తక్షణమే రిపేరు చేసి రైతులకు నీళ్లు అందించాలని అన్నారు. మరమ్మతులు చేయకుండా కేసీఆర్ ను విమర్శించడం సరికాదన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీగా తనను గెలిపిస్తే ఆపద వస్తే అర నిమిషంలో ఉంటానన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ సర్కార్ ప్రజా సంక్షేమం కోసం పని చేసిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు పథకం ద్వారా రైతులకు ఇంకా రైతుబంధు ఇవ్వలేదని ఎద్దేవాచేశారు. వృద్ధాప్య పింఛన్లు రెండు నెలలు గడిచిన రావట్లేదన్నారు. అధికారంలోకి వస్తే ఆసరా పింఛన్లు 4 వేలకు పెంచుతామని ఇంతవరకు అమలుకు నోచుకోలేదని విమర్శించారు. పెద్దపెల్లి పార్లమెంటు ఎంపీగా కొప్పుల ఈశ్వర్ ను గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం ఈశ్వర్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నడిపల్లి ట్రస్ట్ చైర్మన్ విజిత్, మున్సిపల్ చైర్మన్ నల్మాస్ కాంతయ్య, వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, డీసీఎంఎస్ చైర్మన్ తిప్పని లింగయ్య, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ లు సొల్లు సురేష్, ఆసాది పురుషోత్తం, ఎంపీటీసీలు కల్లుదావిదు, కౌన్సిలర్లు శాతరాజు రాజన్న, బీఆర్ ఎస్ మండలాధ్యక్షుడు చుంచు చిన్నయ్య, పట్టణాధ్యక్షుడు పాదం శ్రీనివాస్, గరిసె రవీందర్, చాంద్,గోల్కొండ సత్తయ్య , దొంత నర్సయ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టుదలతో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన గృహిణి

## - పట్టుదల ఉంటే ఎమైనా సాధించవచ్చని నిరూపించిన గృహిణి

**బెల్లంపల్లి టౌన్, మార్చి 5 సూర్య మేజర్ న్యూస్.**
బెల్లంపల్లి పట్టణం బూడిదగడ్డ బస్తీకి చెందిన మాదరబోయిన తరంగిణి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపించింది. మధ్యతరగతి కుటుంబం అయినా మాదరబోయిన గోపాల్,పద్మ లకు ముగ్గురు సంతానం కాగా కుమార్తె తరంగిణి చిన్ననాటి నుండే చదువుల్లో ఎన్నో ర్యాంకులు సాధించింది. ఎన్నో కష్టనష్టాలకు ఓర్చుకున్న తండ్రి ఆమెను చదివించడంలో మాత్రం ఎక్కడా కూడా కాంప్రమైజ్ కాకుండా ఆమెను ఉన్నత చదువులు చదివించడంలో ఎదురయ్యే కష్టాలను సంతోషంగానే స్వీకరించి ముందుకు సాగాడు. తండ్రి ఆశయాలకు అనుగుణంగా ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు ఆమేకు వివాహం అయినప్పటికీ ప్రభుత్వ ఉద్యోగం సాధించేందుకు తన ప్రయత్నాన్ని ఎప్పుడు ఆపలేదు. తనకు వివాహమై ఒక బాబు ఉన్నప్పటికీ నిరంతరం ఉద్యోగ సాధన చేస్తూనే ప్రభుత్వ ఉద్యోగంలో తాను పూర్తి విజయం సాధించింది. బెల్లంపల్లి పట్టణంలోనే తన విద్యాభ్యాసాలు పూర్తిచేసిన ఆమె వివాహం జరిగి భర్తతోపాటు ముంబైలో నివాసముంటున్నారు. ప్రభుత్వం ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేయడంతో తల్లిదండ్రుల వద్దకు వచ్చి ప్రభుత్వ ఉద్యోగాల పరీక్షలకు ప్రిపేరయింది. అనుకున్నదే తడవుగా జూనియర్ లెక్చరర్,పిజిటి,టిజిటి లలో మూడు ప్రభుత్వ ఉద్యోగాలను ఆమె సాధించి బెల్లంపల్లి పట్టణానికి గర్వకారణంగా నిలిచింది. జీవితంలో అనుకున్న లక్ష్యాలను సాధించడానికి ఎంతటి శ్రమనైనా అలవోకగా స్వీకరించాలని అప్పుడే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని నిరూపించిన ఆమెకు కుటుంబ సభ్యులు,బంధువులు,స్థానిక ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలిపారు. తాను అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చేందుకు అహర్నిశలు ఎన్నో కష్టాలు పడుతు తనను చదివించిన తన తండ్రి రుణం ఎప్పుడు తీర్చుకోలేనిదని, అదేవిధంగా కుటుంబ సభ్యుల ప్రోత్సాహం మరువలేనిదని ఆమె కన్నీళ్ల పర్యంతమయ్యారు.



# మహిళలకు సింగరేణి ఆధ్వర్యంలో ఆటల పోటీలు

**మందమర్రి టౌన్, మార్చి 5, సూర్య మేజర్ న్యూస్.**
అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పట్టణంలోని సిఈఆర్ క్లబ్బులో సింగరేణి ఆధ్వర్యంలో మహిళలకు మంగళవారం ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా సేవా అధ్యక్షురాలు ఏ సవిత మనోహర్ హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలకు త్రోబాల్, బాంబ్ ఇన్ బ్లాస్ట్, మ్యూజికల్ బాల్, ఉపన్యాస పోటీలు నిర్వహించగా, పోటీలలో ఏరియాలోని సుమారు 200 మంది మహిళలు, సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న మహిళ ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సేవా అధ్యక్షురాలు సవిత మనోహర్ మాట్లాడుతూ ముందుగా మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన మహిళలకు అంతర్జాతీయ మార్చి 8న మహిళా దినోత్సవం వేడుకలో బహుమతి ప్రధానోత్సవం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, కమ్యూనికేషన్ సెల్, సేవా సమితి కోఆర్డినేటింగ్ అధికారి, డివైపిఎం ఎండి ఆసిఫ్, గనుల, విభాగాల మహిళా ఉద్యోగులు, సేవా సభ్యులు, ఫ్యాకల్టీ సిబ్బంది, మహిళలు, సేవా సమితి, కమ్యూనికేషన్ సెల్, గ్రౌండ్, స్విమ్మింగ్ పూల్ కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.





# మున్నూరు కాపులు అభివృద్ధి చెందాలి




**నిర్మల్ మార్చి 5, సూర్య మేజర్ న్యూస్**
నిర్మల్ జిల్లా కేంద్రంలో మంగళవారం మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ సాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ మున్నూరు కాపులు అభివృద్ధి చెందాలని ఆశించారు.

# విద్యుత్ లైన్ మెన్‌ల సేవలు ప్రశంసనీయం

**సోన్, మార్చి 5 సూర్య మేజర్ న్యూస్:**
మండలంలోని సెక్షన్ కార్యాలయంలో మంగళవారం మండల ఏ ఈ శ్రీనివాస్ లైన్ మెన్ డే సందర్భంగా లైన్మెన్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏఈ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో లైన్మెన్ ఉద్యోగస్తుల సేవలు చంసనీయమని, అభినందనీయమని అన్నారు. లైన్ మెన్ డే సందర్భంగా మండలంలోని లైన్మెన్ లందరికి కేక్ కట్ చేసి, వారికి కేక్ తినిపిస్తు ఘనంగా సన్మానించారు. లైన్మెన్లు గ్రామాలలో విద్యుత్ వినియోగదారులకు సేవలు అందించడంలో ముందుంటారని, విద్యుత్ సంస్థకు, అలాగే వినియోగదారులకు లైన్మెన్ ల సేవలు ఎంతో అవసరమని ఏ ఈ శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ విష్ణు, లైన్ ఇన్స్పెక్టర్ నారాయణ సింగ్, లైన్మెన్లు, జూనియర్ లైన్మెన్లు తదితరులు పాల్గొన్నారు.



# మద్యం దుకాణంలో చోరీ

**రామకృష్ణాపూర్, మార్చి 05, సూర్య మేజర్ న్యూస్.**
క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల పెద్దమ్మ తల్లి వైన్స్ దుకాణంలో మంగళవారం తెల్లవారు జామున దొంగతనం జరిగింది, షాపు యజమాని సోమవారం రాత్రి 10 గంటలకు మద్యం దుకాణం బంద్ చేసి వెళ్లగా సుమారు ఒంటిగంట రెండు గంటల ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు దుకాణం పైన ఉన్న సిమెంట్ రేకులు పగలగొట్టి అందులో నుండి షాపులోకి దూరి నగదు 40 వేల రూపాయలు, సుమారు పదివేల రూపాయల మద్యం సీసాలు, 15 వేల రూపాయల విలువగల సెల్ ఫోన్ ఎత్తుకపోవడం జరిగింది, మద్యం దుకాణం యజమాని అయిందల సదయ్య మంగళవారం ఉదయం దుకాణం తెరువగా దొంగతనం జరిగినట్లుగా గుర్తించి స్థానిక రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు, యజమాని ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, ఎ ఎస్ఐ సూనె శ్రీనివాస్ క్లూస్ టీం క్షుణ్ణంగా పరిశీలించారు, ఈ చోరీకి పాల్పడ్డ దొంగలను తొందరగానే పట్టుకుంటామని తెలియజేశారు.



# అర్హులైన ప్రతి లబ్ధిదారునికి గ్యారంటీ పథకాలు అమలు చేసేందుకు ప్రజా పాలన కార్యక్రమం సేవా కేంద్రాల ఏర్పాటు

**నిర్మల్ మార్చి 5, సూర్య మేజర్ న్యూస్**

ప్రజా పాలన సేవ కేంద్రాల ద్వారా గ్యారెంటీ పథకాల లబ్ధిదారుల ఎంపిక కు అవసరమైన డాక్యుమెంట్లు సేకరించి ప్రజాపాలన సాఫ్ట్ వేర్ లో నమోదు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుండి విద్యుత్ శాఖ కార్యదర్శి ఎస్.ఏ.ఎం రిజ్వి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటు,సాఫ్ట్ వేర్ లో వివరాల నమోదు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి న వీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ లో విద్యుత్ శాఖ కార్యదర్శి ఎస్.ఏ.ఎం రిజ్వి మాట్లాడుతూ, అర్హులైన ప్రతి లబ్ధిదారునీకి గ్యారెంటీ పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రజాపాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని,ప్రతి మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో, అదేవిధంగా మున్సిపాలిటీలలో అవసరమైన మేర ప్రజా పాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రజా పాలన కార్యక్రమం కింద క్షేత్రస్థాయి నుంచి స్వీకరించిన దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేశామని,తెల్ల రేషన్ కార్డు వివరాలు,ఆధార్ కార్డు వివరాలు, గ్యాస్ కనెక్షన్ నెంబర్, విద్యుత్ మీటర్ నెంబర్ వివరాలు లింక్ ఉన్న దరఖాస్తుదారులకు ఇప్పటికే ప్రభుత్వం 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేస్తుందని వివరించారు. గృహ జ్యోతి కింద ఎంపికైన లబ్ధిదారులకు జీరో బిల్లులు పంపిణీ చేస్తున్నామని,ప్రజా పాలన దరఖాస్తు సమయంలో వివరాలు సరిగ్గా నమోదు చేసుకొని దరఖాస్తుదారులు, నూతన ప్రజా పాలన దరఖాస్తుల సైతం ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా సమర్పించవచ్చని ఆయన తెలిపారు. ప్రజలు తమ తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, గ్యాస్ కనెక్షన్ నెంబర్ , విద్యుత్ మీటర్ నెంబర్ వివరాలను ప్రజాపాలన సేవా కేంద్రాలలో గృహ జ్యోతి, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాలలో అర్హులు వివరాలు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ప్రజా పాలన సేవా కేంద్రాల్లో వినియోగించే సాఫ్ట్వేర్ పనితీరును రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఒక తెల్ల రేషన్ కార్డు పై ఒక గ్యాస్ కనెక్షన్, ఒక విద్యుత్ మీటర్ కనెక్షన్ కు మాత్రమే గ్యారెంటీ పథకాలు వర్తిస్తాయని అన్నారు. ప్రజా పాలన సేవా కేంద్రాలలో అవసరమైన మేర దరఖాస్తులు అందుబాటులో ఉంచాలని, ప్రజాపాలన సేవా కేంద్రాల ఏర్పాటు పై విస్తృత ప్రచారం కల్పించాలని, ప్రజాపాలన సేవా కేంద్రాలో విధుల నిర్వహణ, సాఫ్ట్ వేర్ లో వివరాల నమోదుపై క్షేత్రస్థాయి సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని ఆయన కలెక్టర్ లకు సూచించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఎంపిడిఓ, మున్సిపాల్ కార్యాలయాలలో ప్రజా పాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సేవా కేంద్రాలలో గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకాలలో ఏదైనా తప్పులు ఉన్నట్లయితే రేషన్ కార్డు, ఆధార్ కార్డు, విద్యుత్ బిల్, గ్యాస్ పాస్ బుక్, ద్వారా కేంద్రాలలో సరి చేసేలా అధికారులకు సూచనలు చేయడం జరిగిందని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా పరిషత్ సీఈవో గోవింద్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా సమస్యలపై అధికారులు శ్రద్ధ వహించాలి

**- కోలాం కమ్యూనిటీ హాల్ , అంగన్వాడీ కేంద్రం ప్రారంభం - సమస్యపై నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు - గ్రామాల్లో తాగు నీటి సమస్యలు తీర్చాలి - పెంబి సర్వ సభ్య సమావేశంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**



**పెంబి, మార్చ్ 5, సూర్య మేజర్ న్యూస్:**

పెంబి మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో ఉన్న సమస్యలపై అధికారులు అందుబాటులో ఉంటూ సమన్వయంతో పరిష్కారం చేయాలనీ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.వేసవి కాలం కావడంతో అన్ని గ్రామాలలో తాగు నీరు సమస్యలు లేకుండా తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. మండలంలోని రాము గూడాలో రూ.5 లక్షలతో నిర్మించిన అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించారు.అనంతరం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సర్వ సభ్య సమావేశంలో పాల్గొని ఆయా శాఖల వివరాలు గ్రామాల స్థితి గతులను సంబంధిత




అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులకు మంచి ఫలితాలు వచ్చేలాగా చూడాలని మందపెల్లి, కొసగుట్ట హాస్టల్స్ లోని విద్యార్థులపై ప్రత్యేక ద్రుష్టి పెట్టాలని విద్యాధికారులకు సూచించారు. మండలంలోని అభివృద్ధి పనులకు ప్రతి ఒక్కరూ సహాకరించాలని, ప్రతి గ్రామానికి త్రీ ఫేజ్ కరెంట్ సౌకర్యం కల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఉపాధి పనులు ద్వారా కూలిలకు పని కల్పించే విధంగా చూడాలని తెలిపారు. దొత్తి వాగు సమస్యపై సంబంధిత ఉన్నత అధికారులతో మాట్లాడుతానని అన్నారు. అధికారులు అందరూ అధికారులంతా సమన్వయంతో సక్రమంగా అభివృద్ధి పనులు చెయాలని, ప్రజా సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహారిస్తే సహించేది లేదని స్పష్టం చేసారు. అనంతరం మండలంలోని వేణునగర్ గ్రామంలో, కోలాం కమ్యూనిటీ భవనాన్ని, గృహ జ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రమాకాంత్, ఎంపీపీ కవిత గోవింద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు స్వప్నిల్ రెడ్డి,తహసీల్దార్ లక్ష్మన్, వైస్ ఎంపీపీ గంగారెడ్డి, ఏఈ శ్రీనివాస్, జేబీఎం జిల్లా అధ్యక్షులు తులాల శంకర్, భూమేష్, స్వామి, మహేందర్, ఆఫ్ఆర్ఓ రామకృష్ణరావ్, ఏఈలు ఉదయ్, విష్ణు, శ్రీనివాస్, పశు వైద్యధికారి విజయ్,ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలను సందర్శించిన కోవ దౌలత్ రావు మొకాశి

**అదిలాబాద్ మార్చి 05 సూర్య మేజర్ న్యూస్,**

ఆదిలాబాద్ రూరల్ మండలంలోని ఆశ్రమ ఉన్నత (బాలురు) పాఠశాల వాన్వట్ ఆశ్రమ ఉన్నత పాఠశాల (బాలికలు) మామిడి గూడ పాఠశాలలను మంగళవారం ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆశావహ అభ్యర్థి కోవ దౌలత్ రావు మొకాశి ఆకస్మికంగా సందర్శించి, పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను ఆశ్రమ పాఠశాలల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట గుడిహత్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్యాల కరుణాకర్, ఆదివాసి సేన ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు రాయిసిడం జంగు పటేల్, కేడిఆర్ సైన్యం అధ్యక్షులు కాత్లె బుచ్చన్న, కుడ్మేత లవాన్, గందేవార్ సాయి తదితరులు పాల్గొన్నారు

## డిసిసి అధ్యక్షుడిని కలిసిన జిల్లా రజక సంఘం నాయకులు

**నిర్మల్ మార్చి 5, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్లో డిసిసి అధ్యక్షుడు శ్రీహరిరావును జిల్లా రజక సంఘం నాయకులు కలిశారు. అనంతరం శాలువాతో సన్మానించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి బడుగు బలహీన వర్గాల కోసం చేస్తున్న కృషిని కొనియాడారు. అలాగే హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై పోరాట యోధులు చిట్యాల ఐలమ్మ, దుద్దిల్ల పాద రావు విగ్రహాలను ప్రతిష్ఠించే ఆలోచన చేసినందుకు రజక సంఘం తరుపున కృతజ్ఞతలు తెలిపారు.



## తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం డైరీ ఆవిష్కరణ

**మందమర్రి టౌన్, మార్చి 5, సూర్య మేజర్ న్యూస్.**

తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం (హెచ్ 58) నూతన సంవత్సరం-2024 డైరీని మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూపరింటెండెంట్ ఇంజనీర్ శేషారావు, జిల్లా ఎస్ఏఓ శ్రీనివాస్, బెల్లంపల్లి డిఈ రాజన్న, ఏడిఈ శాతం శ్రీనివాస్, చెన్నూర్ ఏడిఈ రవి కుమార్, మంచిర్యాల ఏడిఈ స్వామి, మంచిర్యాల రూరల్ ఏడిఈ రాజశేఖర్, ఎమ్మార్పీ డిఈ రాజన్న, టెక్నికల్ ఏడిఈ తిరుపతిరావు, ఏడిఈ బాలకృష్ణ, ఏఈ అన్నం రమేష్, మందమర్రి ఏఈ మల్లేష్, భీమారం ఏఈ కుమారస్వామి, కొమ్మెర ఏఈ భాస్కర్, హాజీపూర్ ఏఈ మహేందర్ రెడ్డి, జెఏఓ విజయ్ లు హాజరై, డైరీ ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రీజనల్ కార్యదర్శి ముసక నరసయ్య, సర్కిల్ కోశాధికారి సుధాకర్, మంచిర్యాల డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్, డివిజనల్ కార్యదర్శి వినోద్, వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, కోశాధికారి కృష్ణ, సబ్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉస్మాన్ రమేష్, బెల్లంపల్లి డివిజన్ అధ్యక్షుడు జాల తిరుపతి, డివిజనల్ కార్యదర్శి తిరుపతి, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మేడ మహేందర్ రెడ్డి, కోశాధికారి కే అనిల్, సబ్ డివిజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి లక్ష్మయ్య,నాయకులు ఆఫీస్ ఖాన్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అవినీతి అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

**- సిబ్బంది నుంచి రూ.,89 వెలు రీకవరీకి ఆదేశం**
**- సామాజిక తనిఖీ ప్రజా వేదికలో**
**- డీ ఆర్ డీ వో ఎస్.కిషన్.**

**బెల్లంపల్లి, మార్చి 05, సూర్య మేజర్ న్యూస్:**

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఈ సీలు అవినీతి అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని మంచిర్యాల జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎస్.కిషన్ తెలిపారు. మంగళవారం బెల్లంపల్లి ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఎన్ ఆర్ ఈ జీ ఎస్ ద్వారా బెల్లంపల్లి మండలంలో ఏప్రిల్ 1- 2022 నుంచి 31 మార్చి 2023 వరకు,2 ఫిబ్రవరి 2024 నుంచి 15 ఫిబ్రవరి 2024 వరకు 17 గ్రామపంచాయతీలో చేపట్టిన పనులపై మంగళవారం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డి ఆర్ డి ఓ కిషన్ ముఖ్యఅతిథి హాజరుకాగా, ఏపీడి దత్త రావు, ఎం పీ డీ వో మహేందర్,ఎం పీ పీ గోమాస శ్రీనివాస్ ,పీ ఆర్. ఇంచార్జీ ఏ ఈ విష్ణు లు పాల్గొన్నారు. గ్రామ పంచాయతీల వారీగా చేపట్టిన పళ్ళు పళ్ళపై తనిఖీ బృందాలు వివరించాయి. కన్నాల, చా కెపల్లి, మాలగురిజాల, పాత బెల్లంపల్లి, బట్వాన్ పల్లి, సోమగూడెం, అంకుశం, లింగాపూర్, పె ర్కపల్లి, భూదకుర్ద్ దుగినెపల్లి, అంకుశం, భూదాకలాన్, లంబడితండా, దుగినేపల్లి, లింగాపూర్, పెర్కపల్లి, చంద్రవెల్లి, బుచ్చయ్యపల్లి గ్రామ పంచాయతీ ల్లో రూ ,, 3 కోట్ల42 లక్షల 79 వేల 578 చేపట్టిన



పనులలో ఈజీఎస్ సిబ్బంది రూ.,68 వేల 552 లుఅటవీ శాఖ సిబ్బంది రూ.,20 వేల 765 లు అవినీతి అక్రమాలకు పాల్పడ్డట్టు ఈ ప్రజా వేదికలో తనిఖీ బృందాలు నిరూపణ చేశారని డీ ఆర్డీవోఅన్నారు.ఇప్పటికైనా ఈజీఎస్ సిబ్బంది నిబంధనల ప్రకారం పనిచేసి కూలీలకు పనులు కల్పించాలని సూచించారు. అవినీతి అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా వారి నుంచి అవినీతి సొమ్మును రికవరీ చేస్తామని ఈవిషయంలో మండలంలో గల అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డీ ఆర్ డీ వో ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపీ ఓ శ్రీనివాస్, విజిలెన్స్ అధికారి కిరణ్ ,ఎస్ ఆర్ పీ భగవంతు, ఎస్ టి ఎమ్ నరేందర్ , నోడల్ అధికారి సురేష్ , ఏపీవో లు జీనత్ , ఎస్తేర్ దేవెడ్ , టీ ఏ అనీల్ పలువురు సిబ్బంది హాజరయ్యారు.

# సాగు నీటితో దందా చేస్తున్న అధికారులు ప్రధాన రహదారిపై ధర్నా

**- సంబంధిత అధికారిని సస్పెండ్ చేయాలి**

**కడెం,మార్చి 5, సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని సదర్మాట్ అనకట్ట నుంచి సదర్మట్ ఆయాకట్టు చివరి పంటల వరకు సాగునీటిని అందించాలని,కడెం మండలానికి చెందిన రైతులు ఆందోళన చేశారు. కడెం మండలంలోని కొత్త మద్దిపడగా, పాతమద్దిపడగ, లక్ష్మీ సాగర్ గ్రామాల రైతులు కడెం మండలంలోని ధర్మాజీపేట వద్దనున్న ప్రధాన రహదారిపై భైఠాయించి ధర్నా రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, ఇరిగేషన్ అధికారి ఏ.ఈ రవికుమార్ సూచనల మేరకే తాము సదర్మాట్



ఆయకట్టు పంటలు సాగు చేస్తున్నామన్నారు. అయితే ఇప్పుడు ధర్మాజీపేట వరకు మాత్రమే సాగునీటిని విడుదల చేసి కొత్త




మద్దిపడగా పాత మద్దిపడగ,లక్ష్మీ సాగర్ గ్రామాల రైతుల పంటలకు సాగునీటిని విడుదల చేయడం లేదన్నారు. ఒక పక్క రైతుల పంటలు ఎండిన అధికారులు,ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదని అన్నారు.వెంటనే తమ పంటలకు సాగునీటిని విడుదల చేస్తామని పక్కా హామీ ఇస్తేనే ధర్నా విరమిస్తామని రైతులు ఆందోళన బాట పట్టారు. ఈ ఘటనా స్థలానికి కడం ఎస్సై కోసనరాజు మరియు ఎమ్మార్వో చేరుకునీ రైతులతో మాట్లాడి, తప్పక న్యాయం జరిగేలా చూస్తామనడంతో, రైతులు తత్కలికంగా ధర్నాను విరమిస్తున్నము అన్నారు. సంబంధిత ఇరిగేషన్ అధికారి రవికుమార్ డబ్బులు తీసుకొని వేరే గ్రామాల వాళ్లకు సాగునీటిని విడుదల చేస్తున్నారని రైతులు అన్నారు. వెంటనే సంబంధిత అధికారుల్ని సస్పెండ్ చేయాలని రైతులు డిమాండ్ చేశారు.ఇందులో ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ప్రెస్ అండ్ పోలీస్ ఫెండ్లీ క్రికేట్ మ్యాచ్

**వాంకిడి, మార్చ్ 5,సూర్య మేజర్ న్యూస్,**

వాంకిడి. మండల కేంద్రంలో మంగళవారం పోలీస్ వర్సెస్ ప్రెస్ మధ్య నిర్వహించిన క్రికేట్ మ్యాచ్ ఉత్సాహంగా జరిగింది. మొదట బ్యాటింగ్ కు దిగిన పోలీస్ జట్టు 8 ఓవర్లలో 86 పరుగులు చేయగా ప్రెస్ జట్టు 36 పరుగులకే పరిమితం అయింది. మ్యాచ్ అనంతరం సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆటలతో మానసిక ఉల్లాసం లబిస్తుందని అన్నారు. ప్రజలు. యువతతో స్నేహ భావం పెంచేందుకే క్రికేట్ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. నేటి యువత సెల్ ఫోన్లకే పరిమితమవుతూ ఆటలకు దూరమవుతున్నారని, దీంతో మానసిక రోగాలకు గురి అవ్వడం వంటివి జరుగుతాయని అన్నారు. యువత చదువుతో పాటు



ఆటలపై దృష్టి సారిస్తే ఆరోగ్యంతో పాటు మానసికంగా ఎదిగేలా దోహదపుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సాగర్. మీడియా ప్రతినిధులు, డైలి క్రికేట్ యూత్ సభ్యులు, రాకేష్ , లడ్డు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ సోయం బాపురావుకు బోథ్ నాయి బ్రాహ్మణుల కృతజ్ఞతలు



**బోథ్ మార్చ్ 5,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ నాయి బ్రాహ్మణ సేవా సంఘ భవననిర్మాణనికి మూడు లక్షల రూపాయలు మంజూరు చేసిన బిజెపి ఎంపీ సోయం బాపురావుకి, అందుకు సహకరించిన అదిలాబాద్ జిల్లా ఓబీసీ అధ్యక్షులు,మాజీ సర్పంచ్ గొర్ల రాజు యాదవ్కి బోథ్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, అలాగే విశ్వకర్మ పథకం కింద కూడా అర్హులైన నాయి బ్రాహ్మణ సోదరులకు లోన్లు మంజూరు చేయాలని కోరారు. తమలాంటి చేతి వృత్తులు చూసుకొని బతికే వారి కోసం విశ్వకర్మ పథకం చూపిన నరేంద్ర మోడీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన సదస్సు

**కాగజ్ నగర్ టౌన్,మార్చి 05, సూర్య మేజర్ న్యూస్:**

కాగజ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కుమురం భీం జిల్లా



నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదిలాబాద్ నెహ్రూ యువకేంద్రం ఉమ్మడి జిల్లా అధికారి సుశీల్ బాద్ హాజరై నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించారు.కాగజ్ నగర్ ఐసిటిసి కో ఆర్డినేటర్ హరీష్ హెచ్.ఐ.వి, ఎయిడ్స్ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి లక్ష్మీనరసింహం,వైస్ ప్రిన్సిపాల్ డా.సి.హెచ్ రాజు నెహ్రూ యువకేంద్రం వాలంటీర్ మోతీరాం, అధ్యాపకులు డి.జనార్ధన్, వెంకటేశం పాల్గొన్నారు.

# అందరికి అందని గృహజ్యోతి పథకం

**బోథ్ టౌన్,మార్చ్ 5,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన గృహజ్యోతి పథకంలో భాగంగా బోథ్ మండలంలో చాలా మంది విద్యుత్ వినియోగదరులకు జీరో బిల్లు రావడం జరిగింది. దీని వల్ల లబ్ది పొందిన పెద, మధ్యతరగతి ప్రజలు తమ సంతోషం ను వ్యక్తంచేశారు.కాని ఇంక చాలా మంది అర్హులైన వినియోగదరులకు




జీరో బిల్లు లు రాలేదు, దీని గురించి బోథ్ మండల విద్యుత్ ఎ.ఇ రామకృష్ణ ను, ఎమ్.పి.డి.ఓ శ్రీనివాస్ ను వివరణ కోరగా, గృహజ్యోతి పథకంలో అర్హులైన వినియోగదరులకు జీరో బిల్లు రానివారు తమ యొక్క అర్హత పత్రాలను మండల కేంద్రంలోని ఎమ్.పి.డి.ఓ కార్యాలయం లో ప్రజాపాలన డెస్క్ ను ఉంచామని అక్కడ గృహజ్యోతి పథకానికి సంబందించిన పత్రాలను ఇస్తే సరిపోతుందని తెలపడం జరిగింది.

## పశువులకు సకాలంలో టీకాలు అందించేందుకు కార్యచరణ సిద్ధం చేయాలి

### -జిల్లా పశువైద్య, పశు సంవర్ధకశాఖ సంయుక్త సంచాలకులు డా. వై.రమేష్

**మంచిర్యాల,మార్చి05, సూర్య మేజర్ న్యూస్ :**
జిల్లాలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణతో ఇతర వ్యాధి నియంత్రణ టీకాలు అందించేందుకు కార్యచరణ రూపొందించాలని జిల్లా పశువైద్య, పశు సంవర్ధకశాఖ సంయుక్త సంచాలకులు డా? వై.రమేష్ అన్నారు. మంగళవారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో గల రైతు శిక్షణ కేంద్రంలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పశువైద్య, పశు సంవర్ధశాఖ సంయుక్త సంచాలకులు మాట్లాడుతూ జిల్లాలోని పశువులకు వ్యాధి నియంత్రణ టీకాలు అందించేందుకు ఈ నెల 15 నుండి ఏప్రిల్ 10వ తేదీ వరకు సంబంధిత కార్యచరణ రూపొందించాలని, పశు వైద్యులు, పారావెటర్నరీ సిబ్బంది, గోపాలమిత్రులు సమన్వయంతో పని చేసి రైతులు తమ వివరాలు ఆన్లైన్లో నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని, షీప్ పాక్స్ వ్యాక్సినేషన్, థైలేరియా వ్యాక్సినేషన్ ప్రక్రియ ఒక వారంలోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పశువులలో కృత్రిమ గర్భధారణ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా ఆడ దూడల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. పశు వైద్య సిబ్బంది సమయపాలన పాటించి రైతులకు సకాలంలో సేవలు అందించాలని తెలిపారు. ఆరోగ్య సిబ్బందికి సి.పి.ఆర్.పై అవగాహన కల్పిస్తూ సి.పి.ఆర్. ద్వారా ఆపత్కర పరిస్థితులలో ఉన్న వారి ప్రాణాలు కాపాడవచ్చని వివరించారు. అనంతరం ఈ నెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా పశువైద్య సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డా. ఈ. శంకర్, డా. లహరి, పశువైద్య క్షేత్ర, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో విశిష్ట సేవలు అందిస్తున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ...జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల,మార్చి05, సూర్య మేజర్ న్యూస్ :**
జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నూతన పాలక మండలి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్న అనంతరం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ విశిష్ట సేవలు అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో నూతనంగా ఎన్నికైన కార్యవర్గం ప్రజా ఉపయోగకర కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. రెడ్ క్రాస్ సొసైటీ కార్యక్రమాలు విస్తృత పరిచి, కార్యచరణ ప్రకారం నిరంతరంగా సేవలు అందించాలని తెలిపారు. జిల్లా సహకార శాఖ అధికారి, ఎన్నికల అధికారి నర్సయ్య 15 మంది సభ్యులతో కూడిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నూతన పాలక మండలిని ప్రకటించారు. జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్రెడ్డి, వైస్చైర్మన్గా బొప్పు సతీష్, కోశాధికారిగా కె.సత్యపాల్రెడ్డి, సభ్యులుగా ఊరుగొండ మధుసూదన్రెడ్డి, చందూరి మహేందర్, కాసర్ల శ్రీనివాస్, యెల్ల కిషన్, సురభి శరత్కుమార్, ఉదారి చంద్రమోహన్, పవన్కుమార్ తివారి, కేశెట్టి సంతోష్కుమార్, ములుకల్ల సత్యనారాయణరెడ్డి, కటుకం హరీష్, బుద్ధినేని సత్యనారాయణరావు, చుంచు శంకరయ్యలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సిసి రోడ్డు పనులు పరిశీలన

**ముధోల్,05మార్చ్,సూర్య, మేజర్ న్యూస్**
మండల కేంద్రమైన లోని కొత్త బస్టాండ్ ప్రధాన రహదారి పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ విధుల ద్వారా సిసి రోడ్డు పనులను ప్రారంభించడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిషన్ పటేల్ ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పతంగి కిషన్ ,ఖలీల్ పటేల్, ప్రేమ్ నాథ్ రెడ్డి,నవీన్ తదితరులున్నారు.

## ఆదిలాబాద్ ఎంపీ సీటును బంజారాలకు కేటాయించాలి- కుబీర్ మండల గిరిజన నాయకులు పండిత్ జాదవ్

**కుబీర్,05మార్చ్,సూర్య, మేజర్ న్యూస్**
ఆదిలాబాద్ పార్లమెంటు స్థానాన్ని బంజారాలకు కేటాయించాలని కుబీర్ మండల గిరిజన నాయకులు పండిత్ జాదవ్ తెలిపారు. అలాగే గత పార్లమెంటు ఎన్నికల్లో గోండు అభ్యర్థి అయిన సోయం బాపురావు ను లంబాడీ సోదరులు ఆదరించారని అన్నారు. అంతేకాకుండా ఆదిలాబాద్ జిల్లాలో ఎంపీ స్థానానికి ఎస్టీ రిజర్వేషన్ ఇదే చివరిది కావడంతో ఈసారి బంజారా సామాజిక వర్గం నాయకులకు ఎంపీ టికెట్ ను కేటాయించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వానికి విజ్ఞప్తి చేశారు.

## తానూర్ మండల టిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం


**భైంసా,మార్చ్ 05,సూర్య మేజర్ న్యూస్**
తానూర్ మండల బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి.విఠల్ రెడ్డి నివాసంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తానూర్ మండల బిఆర్ఎస్ కార్యకర్తలు మాట్లాడుతూ తాము కెసిఆర్ నాయకత్వంలోని పనిచేస్తామని,పార్టీ మారే అవకాశం లేదని తెలిసి చెప్పారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చేలా ప్రజా పోరాటం చేయాలని సమావేశంలో కార్యకర్తలు నిశ్చయించుకున్నారు. ఈ సమావేశంలో నిర్మల్ జిల్లా ప్రజ పరిషత్ ఉప అధ్యక్షులు సాగరబాయి రాజన్న, డీసీసీబీ డైరెక్టర్ నారాయణ పటేల్,మండల తాజా మాజీ సర్పంచ్ లు,పిఎసిఎస్ డైరెక్టర్ లు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కే సిక్స్ గని సందర్శించిన ఏఐటీయూసీ నాయకులు

**శ్రీరాంపూర్, మార్చ్ 5, సూర్య మేజర్ న్యూస్:**
ఆర్కే పై గనియందు స్థానిక సమస్యలపై వినతిపత్రాన్ని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏఐటీయుసి బ్రాంచ్ కార్యదర్శి ఎస్ కె బాజీ సైదా సమక్షంలో మెమోరాండం ఇచ్చినారు. ఈ సందర్భంగా ఎస్ కే బాజీ సైదా మాట్లాడుతూ సర్వీస్ ఆఫ్ పురాతన ఎస్ డి ఎల్ ను తొలగించి కొత్త ఎస్డిఎల్ ని తెప్పించాలని, సపోర్ట్ మేన్స్ కి అందుబాటులో ఉండేటట్లు పనిముట్లను వర్కింగ్ ఫేసులలో ఉంచాలి అని, అలాగే 2021 మార్చిలో బంద్ చేసిన ఎంప్లాయిస్ ఆర్కే పై క్రెడిట్ సొసైటీలో డబ్బులు రూపాయలు కోటి పది లక్షల రూపాయలు 2019 -20, 2020-21 సంవత్సరాలకు గాను డివిడెంట్ రూపాయలు 6,30,000 సొసైటీ మెంబర్స్ పంచాలి అని, షిఫ్టుల్లో పనిచేయు ఎలక్ట్రిషన్ ఫిట్టర్స్ హెల్పర్స్ ని ఇవ్వాలి అని, అలాగే లీవ్ లో పోయిన స్టాఫ్ కి రివర్స్ ను ఇవ్వాలని అవసరమైతే ఓటి పెట్టాలని మెమోరాండంలో పేర్కొన్నారని తెలియజేశారు. అలాగే క్యాంటీన్ యందు మెనూ ప్రకారం టిఫిన్ పెట్టాలి, నాణ్యమైన టిఫిన్ ఉద్యోగస్తులకు అందించి ఫ్రెష్ ఆయిల్ నే వాడాలని పేర్కొన్నారు. ఉద్యోగస్తులకు లీవ్ ఇవ్వకుండా యజమాన్యం ఇబ్బంది పెడుతున్నారు కావున ఉద్యోగస్తులు అవసరమైనప్పుడు లీవ్ ఇవ్వాలి అని, అండర్ గ్రౌండ్ లో పనిచేసే డెసిగ్నేషన్ ఉద్యోగస్తుల ను అండర్ గ్రౌండ్ లోనే వాడాలి, ఏమైనా ఆరోగ్య లోపం ఉన్నచో తాత్కాలికంగా సర్ఫేస్లో పని కల్పించాలి, అలాగే నెలల తరబడి పెట్టరాదు అంటూ, యజమాన్యం పని భారం పెంచుతూ నలుగురు చేసే పనికి ముగ్గురిని ఉంచుతూ ఉద్యోగస్తులపై పని భారం పెంచుతున్నారు. కావున సరియైన మాన్ పవర్ ఇవ్వాలని పేర్కొన్నారు. మ్యాన్ రైడింగ్ పనివేళాలని ఉదయం 8:30 నుండి స్టాఫ్ చేయనున్నారు సుమారు మొదటి షిఫ్ట్ యందు 500 మంది కార్మికులు ఉంటారు కాబట్టి కనీసం ఉదయం 9 గంటల వరకు మ్యాన్ రైడింగ్ నడపాలి అని మెమొరాండంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ కె వీరభద్రయ్య,డిప్యూటీ జనరల్ సెక్రటరీ ముష్క సమ్మయ్య, ఏరియా కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, నాయకులు బద్రి బుచ్చయ్య, ఫిట్ కార్యదర్శి ఫిట్ ఉపాధ్యక్షులు మల్లేష్, నాయకులు జిపి రావు, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో తనిఖీలు నిర్వహించిన ఎక్సైజ్ అధికారులు





**కడెం,మార్చి 5, సూర్య మేజర్ న్యూస్ :**
నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలోని పలు దుకాణాలలో ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ కమిషనర్ నరసింహారెడ్డి ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లా ఎక్సైజ్ సూపరిడెంట్ అబ్దుల్ రజాక్ ఆధ్వర్యంలో కడెం మండల కేంద్రంలో విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఓ కిరాణా యజమాని షట్టర్లలో గుడుంబా తయారీకి ఉపయోగించే ముడి సరుకు అయిన నిషేధిత 5 టన్నుల నల్ల బెల్లం,3.5 క్వింటల్ల పటికను స్వాధీనం చేసుకొని ఎక్సైజ్ అధికారులు సీజ్ చేశారు. కడెం మండలంలోని పాండాపూర్ గ్రామంలో నాటు సారా తయారీ వ్యక్తిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పట్టుకొని ఈ ముడి సరుకు ఎక్కడ దొరుకుతుంది అని విచారించగా అతను తెలిపిన పక్క సమాచారం మేరకు ఎక్సైజ్ మరియు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తనిఖీలు చేయగా ఈ భారీ ముడి సరుకును కనుగొని పట్టుకొని సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. నాటు సారాయి పూర్తి స్థాయిలో నిర్మూలనలో భాగంగ ఎక్కడ గుడుంబా తయారీ ముడి సరుకులు కనబడిన తమకు సమాచారం అందించాలని జిల్లా ఎక్సైజ్ అధికారి రజాక్ కోరారు.. ఈ దాడుల్లో ఎక్సైజ్,ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ జిల్లా మండలాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో యాదవ కమ్యూనిటీ హాల్ మంజూరు చేయండి

### - ఎస్సీసీఎల్ సి అండ్ ఎండి కి మెమోరాండం అందజేత

**బెల్లంపల్లి, మార్చి 5, సూర్య మేజర్ న్యూస్:**
హైదరాబాద్ సింగరేణి భవన్ లో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి సహకారంతో ఎస్సీసీఎల్ సీ అండ్ ఎండి బలరాం నాయక్ కు బెల్లంపల్లి పట్టణ యాదవ కమ్యూనిటీ హాల్ కోసం ఎమ్మెల్యే లెటర్ తో మెమోరాండం అందజేయడం జరిగింది. ఈ విషయంపై సి అండ్ ఎండి సానుకూలంగా స్పందించి సహకరిస్తామన్నారు. గత కొన్ని సంవత్సరాల కాలం నుండి అన్ని పార్టీల చెందిన యాదవ కుల సంఘం నాయకులు ప్రయత్నించిన ఫలితం, ఇప్పుడు ఎమ్మెల్యే కృషి వల్ల సాకారం అవుతుందని



భావిస్తూ ముందు వెనుక అనుకోకుండా ప్రతి ఒక్క కుల సంఘం నాయకులు, సభ్యులు, బాంధవులు సహకరించాలని మరియు ఎమ్మెల్యే కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో బెల్లంపల్లి యాదవ సంఘం ముఖ్య సలహాదారుడు ముచ్చర్ల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి బండి రాము, గెల్లి జయరాం యాదవ్ బెల్లంపల్లి పట్టణ యాదవ్ సంఘం కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

## ధరణి దరఖాస్తుల పరిష్కారానికి
# త్వరితగతిన చర్యలు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**



**నిర్మల్ ,మార్చి05,సూర్య మేజర్ న్యూస్**

ధరణి దరఖాస్తుల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు.మంగళవారం నిర్మల్ గ్రామీణ మండలం కౌట్ల (కె) గ్రామపంచాయతీ కార్యాలయంలో ధరణి పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియను ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధరణి దరఖాస్తుల పరిష్కారానికి రికార్డులను పరిశీలించి, క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలన్నారు. ప్రత్యేక డ్రైవ్‌లో నిర్దేశిత సమయంలోగా ధరణి మాడ్యూల్స్ ప్రకారం చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల వారీగా వ్యవసాయా విస్తరణ అధికారులు, గ్రామ పంచాయితీ కార్యదర్శులు, రెవెన్యూ బృందం దరఖాస్తుదారుల భూములను పరిశీలించి రికార్డులో ఉన్న వాటిని సరిపోల్చుకొని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం కార్యాలయ ప్రాంగణంలోని నర్సరీని పరిశీలించి, వివరాలు అడిగితెలుసుకున్నారు.నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన సేవ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్అనంతరం నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన సేవ కేంద్రాన్ని పరిశీలించి, అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. కార్యాలయంలోని విభాగాలను పరిశీలించారు. పారదర్శకంగా ప్రజలకు సేవలందించాలని సూచించారు.ఈ కార్యక్రమాలలో మున్సిపల్ కమిషనర్ రాజు, తహసీల్దార్ సంతోష్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 14న ఎస్సీకార్పొరేషన్ దుకాణాల వేలంపాట

**నిర్మల్ మార్చి 5, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్‌లోని ఆర్డీవో కార్యాలయం ఆవరణ ముందు రోడ్డు పక్కన ప్రధాన కూడలిలో గల ఎస్సీ కార్పొరేషన్ యొక్క దుకాణ సముదాయంలోని 3, 5, 10నం గల దుకాణాలను నెలవారి కిరాయి ఇచ్చేందుకు ఈనెల 14న వేలం వేయనున్నట్లు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధికారి మంగళవారం తెలిపారు. ఆసక్తి కలిగిన వారుఉదయం 11:30 ఈ వేలంపాటలో పాల్గొనాలని సూచించారు.

## సిసి రోడ్డు పనులు పరిశీలన


**ముధోల్,05మార్చ్,సూర్య, మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన లోని కొత్త బస్టాండ్ ప్రధాన రహదారి పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఉపాధి హామీ విధుల ద్వారా సిసి రోడ్డు పనులను ప్రారంభించడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిషన్ పటేల్ ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పతంగి కిషన్ ,ఖలీల్ పటేల్, ప్రేమ్ నాథ్ రెడ్డి,నవీన్ తదితరులు న్నారు.

## అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి గ్యారెంటీ పథకాల ఫలాలు

**- రాష్ట్ర విద్యుత్ శాఖ కార్యదర్శి ఎస్. ఏ. ఎం. రిజ్వి**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 5 మార్చ్ సూర్య మేజర్ న్యూస్**




ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన గ్యారెంటీ పథకాల ఫలాలను అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర విద్యుత్ శాఖ కార్యదర్శి ఎస్. ఏ. ఎం. రిజ్వి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో ప్రజా పాలన సేవా కేంద్రాల సాఫ్ట్ వేర్ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యుత్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ ప్రజా పాలన సేవా కేంద్రాల ద్వారా గ్యారెంటీ పథకాల లబ్ధిదారుల ఎంపిక కొరకు అవసరమైన ధ్రువపత్రాలను సేకరించి ప్రజా పాలన సాఫ్ట్ వేర్ లో నమోదు చేయాలని తెలిపారు. తద్వారా అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి గ్యారెంటీ పథకాలు అమలు చేయడం జరుగుతుందని, జిల్లాలోని ప్రతి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం, పురపాలక సంఘ కార్యాలయం లో అవసరమైన మేర ప్రజాపాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయి నుంచి స్వీకరించిన దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేయడం జరిగిందని, తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, గ్యాస్, విద్యుత్ కనెక్షన్ల వివరాలు అనుసంధానమై ఉన్న దరఖాస్తుదారులకు ఇప్పటికే ప్రభుత్వం పథకాల ఫలాలను అమలు చేస్తుందని తెలిపారు. గృహజ్యోతి కింద ఎంపికైన లబ్ధిదారులకు జీరో బిల్లులు పంపిణీ చేయడం జరుగుతుందని, ప్రజా పాలన దరఖాస్తు సమయంలో వివరాలు సక్రమంగా నమోదు చేసుకోని దరఖాస్తుదారులు, నూతన ప్రజా పాలన దరఖాస్తు చేసుకునేవారు ప్రజాపాలన సేవా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తు ద్వారా అందించిన వివరాలతో ఆధార్, తెల్ల రేషన్ కార్డు, గ్యాస్, విద్యుత్ కనెక్షన్ల సంఖ్య సరి చూసి సరిపోయినట్లయితే లబ్ధిదారులను గ్యారెంటీ పథకాల కింద ఎంపిక చేయడం జరుగుతుందని, వివరాలు సరిగ్గా లేనట్లయితే మరోసారి సరైన వివరాలు నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముందుగా తెల్ల రేషన్ కార్డు వివరాలను పరిశీలించాలని, సరిగ్గా ఉన్నట్లయితే సదరు దరఖాస్తుదారులు అందించే గ్యాస్, విద్యుత్ కనెక్షన్ల వివరాలను పరిశీలించాలని, ఒక తెల్ల రేషన్ కార్డు పై ఒక గ్యాస్ కనెక్షన్, ఒక విద్యుత్ మీటర్ కనెక్షన్ కు మాత్రమే వర్తిస్తుందని అన్నారు. ప్రజా పాలన సేవా కేంద్రాలలో అవసరమైన మేర దరఖాస్తులు అందుబాటులో ఉంచాలని, సేవా కేంద్రాల ఏర్పాటుపై ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ప్రజా పాలన సేవ కేంద్రాలలో విధుల నిర్వహణ, సాఫ్ట్ వేర్ లో వివరాల నమోదు పై క్షేత్రస్థాయి సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దౌత్రే, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటుకు సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్యారంటీ పథకాల అమలులో భాగంగా జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాల ఫలాలు అందే విధంగా చర్యలు చేపడుతున్నామని, సేవా కేంద్రాలను వినియోగించుకునే విధంగా జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పార్లమెంట్ ఎన్నికలు సజావుగా సాగేలా రాజకీయ పార్టీలు సహకరించాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దౌత్రే**



**ఆసిఫాబాద్ ప్రతినిధి 5 మార్చ్ సూర్య మేజర్ న్యూస్**

వచ్చే పార్లమెంట్ ఎన్నికలు జిల్లాలో సజావుగా సాగే విధంగా రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దౌత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావుతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితా సవరణలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా జిల్లాలో జరిగే ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు సహకరించి ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని తెలిపారు. జిల్లాలోని 2 నియోజకవర్గాలలో అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద వసతులు, త్రాగునీరు, ఫర్నిచర్, ర్యాంప్, మరుగుదొడ్లు, విద్యుత్, షామియానా ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆసిఫాబాద్ నియోజకవర్గంలో ఓటర్ల సౌకర్యం కొరకు 52, సిర్పూర్ నియోజకవర్గంలో 27 అదనపు సహాయ పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం-2024 లో భాగంగా ఫారం 6, 7, 8 ద్వారా అందిన దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్నికల నిర్వహణకు అవసరమైన సూచనలు సలహాలు అందించాలని తెలిపారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలలో ఓటింగ్ నమోదు అవగాహన కొరకు శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, జిల్లాలో పోలింగ్ శాతాన్ని పెంచేందుకు స్వీప్ ద్వారా జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించి అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీలు తమ తరపున నియమించే బూత్ స్థాయి ఏజెంట్ల వివరాలను అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికను అందించిన ఆలయ కమిటీ సభ్యులు

**కడెం,మార్చి 5, సూర్య మేజర్ న్యూస్:**

కడం మండలంలోని ఎలగడప గ్రామంలో గల శ్రీ అంగడీశ్వర గురుస్తాన్ మటన్ శివాలయం నందు మహాశివరాత్రి ఉత్సవాలను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా ఏర్పాటు చేస్తున్నారు. ఇట్టి ఉత్సవాలకు రావాలని మంగళవారం రోజున ఆలయ కమిటీ



సభ్యులు ఎమ్మెల్యే వెడ్మా బొజ్జుకు ఆహ్వాన పత్రికను అందించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈనెల 8న శివపార్వతుల కళ్యాణం, 9న మహా అన్నదాన కార్యక్రమం కలదని అన్నారు .ఇందులో దేవస్థాన కమిటీ అధ్యక్షులు జడ రాజేందర్, ఉపాధ్యక్షులు ఎదులాపురం రాజశేఖర్, సభ్యులు ఎపురి రాజ్ కుమార్ గౌడ్, అగునురి కృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.